31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం,అక్టోబర్ 14 , 2026 | పేజీలు : 8

# ఫోటోగ్రఫీ పోటీలకు ఆహ్వానం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 13: పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జగిత్యాల జిల్లా యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో, సమాజ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పోలీసుల త్యాగాలు, విధి నిర్వహణలో వారి ప్రతిభను ప్రతిబింబించేలా ఫోటోలు, షార్ట్ ఫిలింలను రూపొందించాలని సూచించారు. ఆసక్తి గల వారు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలు, మూడు నిమిషాలకు మించని షార్ట్ ఫిలింను ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా సమీప పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని కోరారు. ఫోటోలు 10ఐ8 అంగుళాల సైజులో ఉండాలని, షార్ట్ ఫిలింను పెన్‌డ్రైవ్‌లో 2లో

# హైదరాబాద్‌కు ధీటుగా జగిత్యాల జేఎన్‌టీయూ

- యూనివర్సిటీ హోదా దిశగా అడుగులు.. త్వరలో ఎంబీఏ కోర్సు
- ఏఐ సహా ఆధునిక సాంకేతికతలో శిక్షణ
- విద్యార్థులకు కొలువులే లక్ష్యం

**చురకలు విలేకరి, మల్యాల, అక్టోబర్ 13 :** సాంకేతిక విద్యలో జగిత్యాల జేఎన్‌టీయూ కళాశాలను హైదరాబాద్ ప్రధాన క్యాంపస్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నామని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి వెల్లడించారు. అత్యాధునిక వసతులు, నాణ్యమైన విద్యతో ఉత్తర తెలంగాణ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. జగిత్యాల క్యాంపస్‌కు యూనివర్సిటీ హోదా కల్పించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని,త్వరలోనే ఎంబీఏ వంటి కొత్తకోర్సులను ప్రారంభిం చేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె.. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**యూనివర్సిటీగా ఎదిగే అర్హతలు...**

హైదరాబాద్ ప్రధాన క్యాంపస్ తర్వాత జగిత్యాల (సుల్తానాపూర్) కళాశాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని జయలక్ష్మి చెప్పారు. ఇప్పటికే న్యాక్, ఎన్బీఏ గుర్తింపులు సాధించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక భవనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఉత్తర తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గించేలా జగిత్యాల క్యాంపస్‌ను మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ హోదా అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, అందుబాటులో ఉన్న వసతులు, అభివృద్ధి అవకాశాలు



ఈ దిశగా దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా...**

ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ నియామకాలపై ఆర్థిక మందగమనం ప్రభావంకనిపిస్తున్నప్పటికీ, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ఆచరణాత్మక నైపుణ్యాలు ఉంటే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఏఐతోపాటు కొత్త సాంకేతికతలపై అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఉపకులపతి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. పట్టణాలు, మారుమూల ప్రాంతాల కళాశాలల విద్యార్థుల మధ్య నైపుణ్యాల విషయంలో అంతరం తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

**ప్రముఖ సంస్థలతో చేతులు కలిపి..**

విద్యార్థులకు పరిశ్రమల స్థాయి శిక్షణ అందించేందుకు ప్రముఖ సంస్థలతో కలిసి కార్యక్రమాలు చేపడుతున్నామని జయలక్ష్మి వివరించారు. టీసీఎస్ సహకారంతో మంథనిలో చేపట్టిన ప్రయోగాత్మక ప్రాజెక్టును జగిత్యాలతోపాటు ఇతర అనుబంధ కళాశాలల్లోనూ విస్తరించనున్నట్లు తెలిపారు. జేటీపీఐ, ఎంఎస్ఎంఈ సంస్థల సహకారంతో రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, ఎలక్ట్రిక్ వాహనాల సాంకేతికతపై విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

**రూ.20 కోట్లతో ఆధునిక ల్యాబ్‌లు...**

బజాజ్ సంస్థ సామాజిక బాధ్యత నిధులు సుమారు రూ.20 కోట్లతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఆధునిక ప్రయోగశాలలు వచ్చే జనవరి నాటికి ప్రారంభం కానున్నాయని ఆమె వెల్లడించారు. ఈ ల్యాబ్‌లలో జగిత్యాల విద్యార్థులకూ శిక్షణ పొందే అవకాశం కల్పిస్తామని, వారాంతాల్లో అక్కడికి వెళ్లి ఆచరణాత్మక పరిజ్ఞానం సంపాదించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. తరగతి గది విద్యకే పరిమితం కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సాధించినప్పుడే మెరుగైన ఉద్యోగాలు దక్కుతాయని పేర్కొన్నారు. అందుబాటులోకి వస్తున్న ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామస్తుల

# న్యాయమైన కోరిక తీర్చాలి

- ఎన్ హెచ్ -563 వద్ద అండర్ పాస్ నిర్మాణం తప్పనిసరి చేయాలి
- జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలుస్తాం
- మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 13 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామస్తుల న్యాయమైన కోర్కెను తీర్చి, ఆ రెండు గ్రామాల ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు టోల్ ప్లాజా వద్ద కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని మంగళవారం వినోద్ కుమార్ సందర్శించి మద్దతు 2లో

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

- జిల్లాలో ఈ ఏడాది 79 అట్రాసిటీ కేసులు నమోదు
- బాధితులకు రూ.6.90 కోట్ల పరిహారం చెల్లింపు
- గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు చర్యలు తీసుకోవాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 13 :** ఎస్సీ, ఎస్టీల పై అఘాయిత్యాల నిరోధక చట్టం అమలులో భాగంగా బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టం (సవరణ)-2015, పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 అమలుపై జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 79 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో -మిగతా 2లో

## గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గ అమ్మవారు



**జగిత్యాల,అక్టోబర్ 13 :** జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జయ దుర్గ అమ్మవారు మంగళవారం మూడవరోజు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ,దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు,నడిప గంగారాం,ఫణీభూషణ్, ప్రసన్న,కట్ట శ్రీరామ్,భగీరథ,తమ్ముడు సాయి,హరీష్,తిరుపురం రాంచందర్, ద్యావన పెల్లి శంకర్,మాధురి,ఆయన్,ఆధ్వి తదితరులు యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

## నూకపెల్లిలో ఉచిత వైద్య శిబిరం

**-72 మందికి ఉచిత సేవలు**



**జగిత్యాల,అక్టోబర్ 13 :** సాయి స్వస్థ అర్జెంట్ కేర్ సెంటర్, శ్రీ సత్య సాయి సుజల శ్రావంతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నూకపెల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ అవుట్ రీచ్ శిబిరంలో గ్రామానికి చెందిన 72 మంది నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామసర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఉపారాణిలు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, సాయి స్వస్థ టీమ్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ శిబిరంలో డాక్టర్లు చంద్ర వంశీ, వినయ్, శ్రీకాంత్ పూటూరి,వాసు పూటూరి శ్రీజ పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ – మా సెంటర్ లో అన్ని సేవలు ఉచితం, నో క్యాష్ కౌంటర్ అనే నినాదంతో పేదలకు సేవ చేస్తున్నామని తెలిపారు.

## కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామస్తుల న్యాయమైన కోరిక తీర్చాలి

**మొదటి పేజీ తరువాయి...** తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– జాతీయ రహదారి (563) నిర్మాణ సమయంలో నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాల్సిన అండర్ పాస్‌ను నిర్మించకపోవడంతో కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామాలు నాలుగు భాగాలుగా విడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రోజువారీ రాకపోకల కోసం రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందుకే వారు శాంతియుతంగా అండర్ పాస్ నిర్మాణం కోసం దీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు.జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసి కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామ ప్రజల సమస్యను విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తామని వినోద్ కుమార్ వెల్లడించారు. సమస్య పరిష్కారం కోసం తమ వంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు దీక్ష విరమించి అధికారులను కలిసి అండర్ పాస్ సాధించుకునే మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కొత్తగట్టు గ్రామ సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ మాదారపు విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీ.వి. రామకృష్ణారావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, మాజీ జెడ్పిటిసిలు శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు కిషన్ రావు, తిరుపతి, విజయకుమార్ రెడ్డి, అనుప శ్రీనివాస్, మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శ్యామ్ రావు, మలహల్ రావు, నల్ల మల్లారెడ్డి, పూదరి నరేష్, మొకిరాల పురుషోత్తం రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన

# దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మహనీయుల విగ్రహాల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి**

**-ఐలమ్మ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 13 :** తెలంగాణ వీరనారి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మెదక్ పట్టణ నడిబొడ్డున ధ్వంసం చేసిన దుండగుల పై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని చాకలి ఐలమ్మ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాటి భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థపై ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన, అమానవీయ చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం ఒక విగ్రహంపై జరిగిన దాడి మాత్రమే కాదని, తెలంగాణ పోరాట చరిత్రపై, మహిళా ఆత్మగౌరవంపై, బడుగు బలహీన వర్గాల మనోభావాలపై జరిగిన దాడిగా భావించాలని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. విగ్రహాలను ధ్వంసం చేయడం ద్వారా వారి ఆశయాలను చెరిపివేయలేరని, ప్రజల హృదయాల్లో వారి స్థానం ఎప్పటికీ చెక్కుచెదరదని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించడంతో పాటు, విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై కఠిన శిక్షలు విధించేలా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవ మార్గం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాయికృష్ణ పిలుపునిచ్చారు.

# రోబోటిక్ సర్జరీతో కీళ్ల సమస్యలకు చికిత్స




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 13 :** ఆధునిక వైద్య సాంకేతికతను అందిపుచ్చుకుంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో యశోద ఆసుపత్రి ముందుంటుందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు విక్రమ్ బైరి అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.విక్రమ్ బైరి మాట్లాడుతూ ఎముకల అరుగుదల, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న పలువురికి ఆధునిక సాంకేతికతతో కూడిన రోబోటిక్ సర్జరీ ద్వారా చికిత్స అందించినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా నుంచి ఎంతోమంది హైదరాబాద్‌లోని తమ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో హైదరాబాద్‌కు రాలేని రోగులకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రతి నెల రెండవ మంగళవారం జగిత్యాల పట్టణంలోని కనెక్ట్ ఆసుపత్రి యందు అందుబాటులో ఉంటామని తెలిపారు. పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కీళ్ల సమస్యలకు రోబోటిక్ సర్జరీ ద్వారా ఆధునిక చికిత్స అందిస్తున్నామని, తగిన వైద్య విధానాలతో రోగులు త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం తమ ఆసుపత్రిలో ఈహెచ్ఎస్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని విక్రమ్ బైరి తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్లు రాజేష్, ఎగ్జిక్యూటివ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** ఇప్పటివరకు మొత్తం 20 కేసులు నిరూపితమయ్యాయని, మిగిలిన కేసులు న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయని వివరించారు.అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో కలెక్టరేట్ స్థాయిలో ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని తెలిపారు. జిల్లాలో మొత్తం రూ. 7.60కోట్ల పరిహారానికిగాను ఇప్పటివరకు రూ.6.90కోట్లు చెల్లించామని,మిగిలిన రూ.79లక్షలు ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి నెల గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని,



ఆలస్యంగా ధ్రువీకరణ పత్రాలు పొందడం వల్ల ఎదురయ్యే సమస్యలను వివరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కులధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులకు సకాలంలో పత్రాలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్సీ,ఎస్టీ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చట్టనిబంధనల ప్రకారంచర్యలు తీసుకోవాలని సూచించారు.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన బాధితులు ఫిర్యాదులకోసం పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి,వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.దసరా పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రతి గ్రామ అభివృద్ధి కమిటీకి కులవివక్షకు తావు లేకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.పండుగ వేడుకల్లో అన్నివర్గాల ప్రజలు సమానంగా పాల్గొనేలా చూడాలని,గ్రామాల్లో సామాజిక సామరస్యం,సమానత్వ భావనలను పెంపొందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపురోగతి, బాధితులకు పరిహారం చెల్లింపు,కుల ధ్రువీకరణ పత్రాల జారీ,పౌర హక్కుల పరిరక్షణ అంశాలపై సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చట్టాల అమలును పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ పోటీలకు ఆహ్వానం



**మొదటి పేజీ తరువాయి...** తమ పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు షార్ట్ ఫిలింలు, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్ దగ్ధం

**-పొగలు రావడంతో అప్రమత్తమైన యజమాని,తప్పిన పెను ప్రమాదం**



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం అక్టోబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకోండ గ్రామనికి చెందిన నారె రాము ఎలక్ట్రానిక్ స్కుటర్ గోదూరు గ్రామ శివారులో ఎలక్ట్రిక్ స్కూటర్ దగ్ధమైంది. మెట్‌పల్లి నుంచి వర్షకొండ గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి నారె రాము స్కూటర్‌పై వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది .ప్రయాణిస్తున్న సమయంలో స్కూటర్‌లో ఒక్కసారిగా పొగలు రావడాన్ని గమనించిన రాము వెంటనే అప్రమత్తమై వాహనాన్ని నిలిపివేశారు. కొద్దిసేపటికే స్కూటర్‌లో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో వాహనం పూర్తిగా కాలిపోయింది. రాము సకాలంలో స్పందించి స్కూటర్‌ను నిలిపివేయడంతో కుటుంబ సభ్యులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.సంఘటనలో స్కూటర్ పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టం సంభవించింది. కాగా, ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఏడాది క్రితమే కొనుగోలు చేసినట్లు యజమాని రాము తెలిపారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**



**చురకలు విలేఖరి,కరీంనగర్,అక్టోబర్, 13 :** కరీంనగర్ జిల్లాలో ప్రవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు విద్యా సంవత్సరం ముగియకముందే స్కాలర్షిప్ టెస్టులు నిర్వహించి ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేటు పాఠశాల కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కరీంనగర్‌తో పాటుగా ఇతర ప్రాంతాల లో వచ్చే విద్యా సంవత్సరానికి గాను స్కాలర్షిప్ టెస్ట్ పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తున్న పాఠశాలలు జూనియర్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి గాని ఇంటర్మీడియట్ అధికారి గాని పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.. ప్రవేట్ పాఠశాల కళాశాల యజమాన్యాలును ప్రోత్సహిస్తూ అడ్మిషన్లను చేసుకునే విధంగా పరోక్షంగా సహకరిస్తున్నారు.ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పత్రిక ద్వారా మనవి చేసుకుంటున్నామని తెలిపారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పటినుండి అడ్మిషన్లకు ఆయా కళాశాలలు టెస్ట్ నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేసి,చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి,బీర్‌పూర్,అక్టోబర్ 13 :** బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మంగళవారం మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణామాత,శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**- గ్రామగ్రామాన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**
**- ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక సందడి**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి,బర్దిపూర్,ములరాంపూర్, గోదూర్,తిమ్మాపూర్,ఇబ్రహీంపట్నం, డబ్బా,యామాపూర్,ఎర్దండి,ఫకీర్ కొండాపూర్,వర్షకొండ,అమ్మకపేట, కోమటికొండాపూర్,కేశాపూర్,కోజన్ కొత్తూరు గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణామాత, శాకాంబరి దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.దీంతో ఆయా గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

**ప్రత్యేక పూజలు.. అభిషేకాలు..**

ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల్లో అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు,పంచామృత అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి మండపాలకు చేరుకుని దర్శనం చేసుకున్నారు.మహిళలు కుంకుమార్చనలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.భవానీ దీక్ష భక్తులు సైతం పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిఆశీస్సులు పొందారు.

**అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం...**

అన్నపూర్ణామాత అలంకారంలో అమ్మవారు అన్నసమృద్ధిని, శాకాంబరి రూపంలో ప్రకృతి సమృద్ధిని ప్రసాదించే తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి నామస్మరణలు, భక్తిగీతాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో నవరాత్రి ఉత్సవ కమిటీల సభ్యులు,మహిళలు, గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (13) :** యువత క్రీడలకు దగ్గరగా ఉంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎస్ఐ జి. నవీన్ కుమార్ మంగళవారం సూచించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు, సీఐ బి. సురేష్ బాబు సుచనల మేరకు ఇబ్రహీంపట్నం మండల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ క్రికెట్ లీగ్‌ను సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యం తో పాటు భవిష్యత్తును దెబ్బతీస్తుందన్నారు.యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐకమత్యం,స్నేహభావాన్ని పెంచుతాయన్నారు.ఈ క్రికెట్ లీగ్‌లో ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల యువత, పోలీసు సిబ్బంది సైతం యువతతో కలిసి క్రికెట్ ఆడతారని ఎస్ఐ పెర్కొన్నారు. ఈకార్యక్రమంలోసిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మారుపాక వినోద్‌కు మరణం లేదు

**-సేవా కార్యక్రమాల్లో చిరంజీవి**
**-మొదటి వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 13 :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మారుపాక వినోద్ భౌతికంగా దూరమైనా, నిరుపేదలకు సేవలు అందించడం ద్వారా ఆత్మీయుల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోతారని ఆయన మిత్రులు పేర్కొన్నారు.కోరుట్ల పట్టణానికి చెందిన మారుపాక వినోద్ గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని మిత్రులు ఇటిక్యాల వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తమ ఆత్మీయతను చాటుకున్నారు. వినోద్ జ్ఞాపకార్థం ఆయన పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి, ప్రతి ఏటా వేసవిలో చలివేంద్రం నిర్వహించడంతో పాటు అనాథలకు, వృద్ధాశ్రమాలకు సహాయం అందించాలని మిత్రులు సంకల్పించారు. నిరుపేదలకు సేవలు అందించడం ద్వారా వినోద్ ఆశయాలను కొనసాగించాలని నిర్ణయించారు. ఆకలితో అలమటించే అనాథలకు అండగా నిలుస్తూ, ఆప్తమిత్రుడి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో సజీవంగా ఉంచాలనే వారి సంకల్పాన్ని పలువురు అభినందించారు. మారుపాక వినోద్‌కు మరణం లేదని, ఆయన చేసిన మంచిపనులు, మిత్రులు చేపట్టే సేవా కార్యక్రమాల రూపంలో ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొన్నారు.

# దివ్యాంగుల వాహనాల రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 13 :** తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేసిన రెట్రోఫిటెడ్ వాహనాల (టీవీఎస్ జూపిటర్) శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా సంక్షేమ శాఖ ప్రత్యేకచర్యలు చేపట్టింది. లబ్ధిదారులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయగా, జగిత్యాల, కోరుట్ల ఆర్టిఓ కార్యాలయాల్లో శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో అసంపూర్తి ధృవపత్రాల కారణంగా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతు న్నాయని దివ్యాంగులు జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే



స్పందించిన జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల,దివ్యాంగుల సంక్షేమ అధికారి డా.ఆడేపు భాస్కర్ ఆదేశాల మేరకు డీఎంసీ,ఎఫ్ఆర్ఓ.ఎం.కొండయ్య, జిల్లా రవాణా అధికారి సమ్దానీ అహ్మద్ ను కలిసి చర్చించారు.టీఆర్ ఒరిజినల్ అప్లికేషన్,ఫారం 20,21, అడ్రస్ ప్రూఫ్, ఇన్ వాయిస్, ట్యాక్స్ రిసిప్ట్, అడాప్టెడ్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ తో పాటు ఫారం 22, 22-ఎ, రెట్రోఫిట్ మెంట్ సర్టిఫికెట్, ఆర్ఎంవి మ్యాప్ జతచేయక పోవడంతో దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని డీటీఓ తెలిపారు.వెంటనే డిడబ్ల్యూఓ డా.భాస్కర్ హైదరాబాద్‌లోని కిరణ్ టీవీఎస్ మేనేజర్‌తో మాట్లాడి పెండింగ్ పత్రాలను తెప్పించి డిటిఓకు అందజేశారు.జగిత్యాల,కోరుట్ల కార్యాల యాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల,కోరుట్ల ఆర్టీఓ అధికారులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, దివ్యాంగుల సంఘ నాయకులు అస్గర్ మొహమ్మద్ ఖాన్,రాజేష్, లబ్ధిదారుడు అనిల్ పాల్గొన్నారు.

## అర్హులందరికి చేయూత పెన్షన్లు



**చురకలు విలేకరి,ధర్మపురి,అక్టోబర్ 13 :** తెలంగాణ ప్రభుత్వం అర్హులందరికి చేయూత పెన్షన్లు అందిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్హత నిర్ధారణ ధర్మపురి పట్టణంలో దరఖాస్తులను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి. గౌతమ్ రెడ్డి లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి,అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడూ పెన్షన్‌కు దూరం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ తూముల్లో చెత్తచెదారం

**-పట్టించుకోని అధికారులు**

**-సాగునీటికై రైతుల ఆవేదన**





**చురకలు విలేకరి, మల్లాపూర్,అక్టోబర్ 13 :** గత మూడు రోజుల క్రితం ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీటిని అధికారులు విడుదల చేయగా నీటి కోసం ఎదురు చూస్తున్న రైతులు కాలువ నుండి వచ్చే నీటి తూముల్లో చెత్తాచెదారం పేర్కపోయి నీరు పంట పోలాలకు అందలేని దుస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ కాలువ తూము వద్ద రైతులే చెత్త తొలగించుకొని నీటిని పంట పొలాల్లోకి మళ్లించుకునే పరిస్థితి వచ్చింది. నీటిని విడుదల చేసినప్పుడు ముందస్తు అధికారులు పర్యవేక్షించాల్సిన బాద్యత లేకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే అవస్థలు పడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తూముల ద్వారా నీరు సక్రమంగా పంట పోలాలు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కేసుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి,అక్టోబర్ 13 :** పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి వై. జానకి అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు, సాక్షుల హాజరు తదితర అంశాలపై పోలీసులతో చర్చించారు. అనంతరం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్ కేసులు వివరాలు ఖైదీలకు అందిస్తున్న న్యాయ సహాయంపై చర్చించారు.ఈ సమావేశం లో ధర్మపురి ఎస్ఐ సదాకర్,వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్, బుగ్గారం ఎస్ఐ శ్రీకాంత్, ఎక్సైజ్ ఎస్ఐ జమీల్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో మార్కండేయ దేవాలయం



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 13 :** రాయికల్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో విశ్వపాలిని సేవా సమితి స్థానిక మార్కండేయ దేవాలయంలో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాదన కార్యక్రమాన్ని నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్చారణలు,భక్తుల శివనామస్మరణ మధ్య రుద్రాభిషేకం,భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఈ సందర్భంగా విశ్వపాలిని సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. భగవంతుని కృపతో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి,కట్కం రవీందర్,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ గంగ లక్ష్మి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పోప అధ్యక్షులు దాసరి రామస్వామి,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్, సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, అష్టమవాడ పెద్దలు,విశ్వపాలిని కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 13 :** జగిత్యాల పట్టణంలోని టౌన్-3 సెక్షన్ పరిధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. 11 కేవీ ఫీడర్‌పై పనుల నేపథ్యంలో భవానీనగర్, బుడుగజంగాల కాలనీ, అయ్యప్ప గుడి, శాంతినగర్, పద్మనాయక ఫంక్షన్ హాల్ ప్రాంతం, కరీంనగర్ డైరీ, కరీంనగర్ రోడ్ ప్రాంతం, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జయశంకర్ విగ్రహం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## చంద్రఘంట రూపంలో అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 13 :** కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి అవరణలో నిర్వహిస్తున్న దశమ వర్ష దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళవారం కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాదిగా మాతలు, భక్తులతో అమ్మవారి మండపం కిటకిటలాడింది. సాయంత్రం పసుపు తో చేసిన హరిద్రాగణపతి ని పల్లకి సేవలో భజ భజంత్రీల మధ్య ఎదుర్కొన్నారు. అమ్మవారిని ఇష్టమైన వివిధ రంగుల గాజుల అలంకరణతో కనక దుర్గా అమ్మవారు విశేషంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు బిక్షగా అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు కనకదుర్గ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఓవర్ లోడ్‌తో గుట్టపై నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు



**చురకలు విలేకరి, బీర్ పూర్, అక్టోబర్ 13 :** బీర్‌పూర్ మండలం కొల్వాయి నుండి జగిత్యాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు మంగళవారం ప్రయాణికుల ఓవర్ లోడ్ తో బీర్ పూర్ గుట్టపై నిలిచిపోయింది. బస్సు గుట్ట ఎక్కుతుండగా ఒక్కసారిగా ఆగిపోయింది. బస్సులో సుమారు 100 మందికి పైగా ప్రయాణికులున్నారు. దీంతో ప్రయాణికులు బస్సు దిగి గుట్ట కిందికి నడుచుకుంటూ వెళ్లారు. గుట్ట ఎక్కిన తర్వాత తిరిగి బస్సులో ఎక్కి జగిత్యాలకు చేరుకున్నారు. బస్సు సిబ్బంది చెప్పినా ప్రయాణికులు వినిపించుకోలేదని తెలిసింది. గతంలో ఇదే గుట్టపై బస్సు బోల్తా పడి ప్రాణనష్టం జరిగిందని, ఈ రూట్లో అదనపు బస్సులు వేయాలని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 13 :** వి.ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో,జి.ఎన్.ఎం నర్సింగ్ విద్యార్థికి ఆర్థికసహాయం అందజేశారు .రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని. సప్తగిరి కాలనీలో నివాసముంటున్న సిరివేన అక్షయ జివిఎమ్ నర్సింగ్ విద్యార్థికి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి చదువుతున్న 3 సంవత్సరాల కోర్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందించడానికి గోదావరిఖని మేదర్ బస్తిలోని చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు సిహెచ్ కిషోర్ తన తండ్రి సిహెచ్ చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థి చదువుపించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతినెల 1000రూపాయలు చొప్పున అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం విద్యార్థికి 4నెల వేయి రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్, క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాంకుమార్ గౌడ్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా,సురభి శ్రీధర్ లు హాజరై మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని. దీనిలో భాగంగానే గోదావరిఖని సప్తగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థికి జివిఎమ్ చదువుకోవడానికి మూడు సంవత్సరాలకు అయ్యే ఖర్చును సిహెచ్ కిషోర్ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా బుధవారం వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున విద్యార్థి కి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి చిన్న వయసులోనే అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ విద్యార్థి యొక్క అమ్మమ్మ కూలి పని చేసుకుంటూ చదువుపించడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి చదువు కోసం తమ సంస్థను ఆర్థిక సాయం కోరగా సిహెచ్ కిషోర్ చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న కిషోర్ కు తమ సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి శ్యాం, క్లబ్ కార్యవర్గ సభ్యుడు బొల్లం మధు తోపాటు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ ద్వారా 115 సెల్‌ఫోన్ల రికవరీ : నిర్మల్ ఎస్పీ

**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 13 :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేయడంలో నిర్మల్ జిల్లా పోలీసులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా సుమారు రూ.13.80 లక్షల విలువైన 115 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, ఎస్పీ.జానకి షర్మిల బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా జిల్లా పరిధిలో ఇప్పటివరకు మొత్తం 2,492 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు తిరిగి అందజేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన పరికరంగా మారిందని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్‌కు సంబంధించిన వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలతో సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేయడంతో పాటు,సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దానిని గుర్తించి రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. మార్కెట్లు, బస్టాండ్లు, బస్సులు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రజలు తమ మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో మొబైల్ ఫోన్లు చోరీకి గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే ముందు వాటి బిల్లు,ఐఎమ్ ఈఐ నంబర్,ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలు లేని లేదా అనుమానాస్పదంగా విక్రయించే మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు సీఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.



మొబైల్ ఫోన్ల రికవరీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి విశేష కృషి చేసిన ఐటీ కోర్ సిబ్బంది,సంబంధిత పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు ఎస్పీ డి.ఉపేందర్ రెడ్డి,ఆర్ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్, ఐటీ కోర్ సిబ్బంది,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్సై పైన ఇతర పోలీసులపైన అసత్య ప్రచారం

**-ఇద్దరి అరెస్ట్ రిమాండ్**

**-సిఐ ఓ వెంకటేష్**





**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 :** గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రిపోర్ట్ అయిన కేసు విషయంలో పోలీసుల ఇన్విస్టిగేషన్‌కు సహకరించకుండా అడిగిన సమాచారం ఇవ్వకుండ గంభీరావుపేట ఎస్సై పైన ఇతర పోలీసుల పైన అసత్య ప్రచారం చేస్తూ వ్యక్తిగతంగా కించపరుస్తూ వరుస కథనాలు రాస్తూ పోలీస్ ఇన్విస్టిగేషన్‌ను తప్పుదారి పట్టించేటట్టు చేసిన ఏగ్ధం న్యూస్ పత్రిక ఎడిటర్ నూకల మర్రి గ్రామానికి చెందిన పోతూరి శేఖర్‌ను మంచిర్యాలకు చెందిన రాతిపల్లి సంపత్‌లపై కేసు నమోదు చేసి మంగళవారం కరీంనగర్‌లో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వార్తలు రాసేటప్పుడు పూర్వాపరాలు తెలుసుకోకుండా వ్యక్తిగత అసత్య ప్రసారాలు రాసిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపినారు.

## మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 13 :** తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ ఉద్యమకారుడు పోసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. మధుసూదనచారి జన్మదిన వేడుకలు పెద్దపల్లి స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..మధుసూదన చారి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ జహంగీర్,శ్రీనివాస్, అన్వేష్, షరీఫ్, మంచు రామస్వామి,నర్సయ్య,రిషి,జబీర్, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్‌కుమార్ స్మారకంగా కమాన్ ప్రారంభం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 13 :** రామగిరి మండలం కల్వచర్లలో అనిల్‌కుమార్ స్మారక అర్థం కమాన్‌ను అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన బొంకూరి ఓదమ్మ-పోచం కుమారుడు,కీర్తిశేషులు బొంకూరి అనిల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం అంబేద్కర్ నగర్‌లో నిర్మించిన కమాన్ ను మంగళవారం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె కమాన్‌ను ప్రారంభించి అనిల్ కుమార్ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనిల్ కుమార్ స్మారకంగా ఏర్పాటు చేసిన కమాన్ ఆయనను ఎప్పటికీ గుర్తుచేసుకునేలా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ,కొయ్యడ పద్మ,రొడ్డ విజయ్,రేండ్ల కుమారస్వామి, కొట్టే నాగరాజు,వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు, గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజేందర్‌ను పరామర్శించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బుగ్గ కృష్ణమూర్తిశర్మ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుడిది రాజేందర్ గుండెపోటుకు గురై మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ ఆసుపత్రికి వెళ్లి రాజేందర్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. రాజేందర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారి బాల్ రెడ్డి, జర్నలిస్టు పెంటం శ్రీనివాస్, నాయకులు ఎడ్ల రాజ్ కుమార్, ఎడ్ల సందీప్, కంచర్ల రాజు, దుమాల సర్పంచ్ శరవింద్, బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్, మాజీ ఎంపీపీ భర్త పిల్లి కిషన్ యాదవ్‌తో పాటు పలువురు పరభర్శించారు.

## వాసవి సేవాదళ్ రాష్ట్ర వైస్‌చైర్మన్‌గా ఆమెడ శ్రీధర్ నియామకం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్ 13 :** నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆమెడ శ్రీధర్‌ను ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు మహంకాళి విజయ్ కుమార్ గుప్తా నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకంలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొటూరి మురళి గుప్తా, మహాసభ కార్యదర్శి పోల. సుధాకర్ గుప్తా,రాష్ట్ర పొలిటికల్ వైస్ చైర్మన్ లింగంపల్లి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఈసీ సభ్యులు పాల్దే. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.వాసవి సేవాదళ్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన ఆమెడ శ్రీధర్‌కు పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,ప్రముఖులు,శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు. ఆయన తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి, సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.పలువురు ఆర్యవైశ్య సభ్యులు ఆమెడ.శ్రీధర్‌కు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజ సంపత్ కుమార్ ఎన్నిక



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజ సంపత్ కుమార్ ఎన్నికయ్యారు, ఈమేరకు రాష్ట్రఅధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.పంజా సంపత్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం స్పందిస్తాం ఉద్యమాలు చేస్తాం అని ప్రకటించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు వివిధ పత్రికలకు వెట్టిచాకిరి చేస్తున్నమని వర్కింగ్ జర్నలిస్టులను యజమాన్యాలు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఐక్య మత్యంతో పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకుందా మన్నారు.తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పంజ సంపత్ కుమార్ ఎన్నిక పట్ల పలువురు జర్నలిస్ట్ లు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# నాగుల ఎల్లమ్మ ఆలయంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

### -శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న తోట ఆగయ్య దంపతులు, గుండారపు కృష్ణారెడ్డి





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ జమదగ్ని సమేత నాగుల ఎల్లమ్మ ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య తన భార్య హైమావతితో కలిసి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి కూడా ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాగుల ప్రదీప్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# భూ వివాదంతో రైతు బలి

### -కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలి : టీఆర్‌పీ డిమాండ్




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 13 :** భూవివాదం కారణంగా హుజూరాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రైతు కన్నబోయిన ఓదెలు ఆత్మహత్యకు కారణమైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ సర్పంచ్ భర్త పత్తి కృష్ణారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ ఘటనపై తీవ్రస్థాయిలో స్పందించారు.

**జరిగిన ఘటన వివరాలు:**

హుజూరాబాద్ మండలం వెంకట్రావుపల్లికి చెందిన కన్నబోయిన ఓదెలు 2018లో పత్తి విష్ణువర్ధన్ రెడ్డి (పత్తి కృష్ణారెడ్డి సోదరుడు) నుంచి 1 ఎకరం 4 గుంటల భూమిని 'సాదా బైనామా' కింద రూ. 10.40 లక్షలు చెల్లించి కొనుగోలు చేశారు. అయితే కుటుంబ తగాదాలు, న్యాయపరమైన వివాదాల కారణంగా ఆ భూమి రిజిస్ట్రేషన్ ఆలస్యమైంది. దీన్ని ఆసరాగా చేసుకున్న సర్పంచ్ భర్త పత్తి కృష్ణారెడ్డి, 2022లో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఆ భూమిని తన పేరిట నమోదు చేసుకున్నారని రజనీ కుమార్ యాదవ్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో తీసుకున్న పూర్తి మొత్తాన్ని చెల్లించకుండా, కేవలం రూ. 2.70 లక్షలు మాత్రమే ఇస్తానని, "దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు.

**తీవ్ర మనస్తాపంతోనే ఆత్మహత్య:**

ఈ బెదిరింపులు, అన్యాయంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓదెలు గత నెల 2వ తేదీన క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా, చికిత్స పొందుతూ మరుసటి రోజు (3వ తేదీన) మృతి చెందారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, నిందితుడు అధికార పార్టీకి చెందిన నాయకుడు కావడంతో పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.

**పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు - ఆందోళన హెచ్చరిక:**

బాధిత యాదవ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని, తక్షణమే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎస్‌హెచ్‌ఓకు వినతి పత్రం అందజేశామని,త్వరలో కరీంనగర్ సీపీ, ఏసీపీలను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. పత్తి కృష్ణారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి భూమి దక్కేలా చేయకపోతే స్థానిక నాయకత్వం తో కలిసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో టీఆర్‌పీ మండల అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున, బొడ్డు దేవదాస్, బొడ్డు సుమన్, ఇమ్మడి ఉదయ్ కుమార్, తామన్ రామన్ కుమార్, మృతుని కుమారుడు కన్నెబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్‌లో ఘనంగా పిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

### -కోటిలింగాల క్షేత్రంలో అభిమానుల ప్రత్యేక పూజలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్కలక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలోభారీ కేక్‌కట్ చేసి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యంతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పాశిగామ యువత ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గమ్యం రెస్టారెంట్ వద్ద పొనుగోటి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. కేక్ కట్ చేసి టపాసులుపేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు, సర్పంచ్ లు భూపెల్లి రాజయ్య, దొరిశెట్టి మల్లేశం, నాయకులు బొడ్డు రామస్వామి, బందెల ఉదయ్ గౌడ్ రాందేని కోటయ్య, బోడకుంటి రమేష్ , దావుల లక్ష్మణ్,బండమీది గోపి,మే రుగు నరేష్, గాజుల రవి, యాగండ్ల గంగయ్య, రేగొండ శ్రీనివాస్,జక్కుల సత్యనారాయణ, జైశెట్టి రామ క్రిష్ణ, నక్క సురేష్,ముచ్చర్ల తిరుపతి,కాసం సంతోష్,గొపతి నరేష్, మల్లేష్‌తో పాటు పొనుగోటిఅభిమానులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# చంద్రఘంటా మాత రూపంలో దుర్గామాత

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

ధర్మ పురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శర న్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా మూడవ రోజైన మంగళ వారం దుర్గామాత చంద్ర ఘంటా దేవి రూపధారిణియై ప్రత్యేక పూజలందుకున్నది.

**ప్రత్యేకతలు**

దుర్గామాత తృతీయ స్వరూపం చంద్ర ఘంటా దేవి మాతగా ప్రసిద్ధి గాంచింది.నవరా త్ర్యుపాసనలో మూడవ నాడు ఈ దేవినే కొలుస్తారు. ఈమె స్వరూపం పరమ శాంతిదాయ కమై,కళ్యాప్రదమైనది.ఈమె మస్తకంపై ఆకారంలో చంద్రుడు అర్ధాకృతిలో ఉంటాడు. స్వర్ణ సమ శరీరంతో భాసిల్లుతుంది. ఈమె దశ హస్తాలలో దర్శనమిచ్చిన దుర్గామాత ఖడ్గాది శస్త్రాలు,బాణాది అస్త్రాలు రాజిల్లు తుంటాయి. సింహ వాహినియై ముద్ర సర్వదా యుద్ధోన్ముఖమై ఉంటుంది. ఘంటా సదృశమైన ఈమె చండ ధ్వనులకు అత్యాచారులైన దానవులు కంపిస్తారు. నవరాత్రులలో తృతీయ దినానికి ప్రత్యేకత ఉంది. మూడవ నాడు జరిగే పూజ సాధకుని మనస్సు, మణి పూర చక్రంలో ప్రతిష్ఠితమై ఉండి, దేవి కరుణ వల్ల సాధకునకు అలౌకిక వస్తు దర్శనమవుతుంది. దివ్య సుగంధానుభవం కలుగు తుంది. ఆమె కృపవల్ల సకల పాపాలన్నీ నశిస్తాయి. ఆరాధన సర్వఫల దాయక మవుతుంది. ఈమె ఆరాధన మాత్రం చేతనే



సాధకునకు లభించే వీరత్వ లక్షణాలు నిర్భయాలతోపాటు సౌమ్యత్వ, వినమ్రత్వాలు లభిస్తాయి.మాత భక్తులు ఎక్కడికి వెళ్ళినా,వారిని చూసిన వారు సుఖశాంతులతో వర్ధిల్లుతారు.ఆ తల్లిని ఉపాసిం చడంతో సాంసారిక కష్టాలన్నీ విముక్తి పొందుతాయి.శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు,ఋత్వికులచే మహా సంకల్పము,పృధ్వీకలశ,గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వచనము,నవగ్రహ, వాస్తు,క్షేత్ర పాలక,యోగిని, అంకురారోపణ,మాతృక,సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి.ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి చతుషష్ఠి పూజ,శ్రీ చక్రమునకు కుంకుమార్చన,హారతి,మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా,సువాసిని పూజలు జరిగినవి. అమ్మ వారు “చంద్రఘంట”రూపములో గులాబి రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చినది.దేవస్థాన ఈఓ ఎస్.శ్రీనివాస్,వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ,ఓంకార్‌శర్మ,పాలెపు ప్రవీణ్‌శర్మ,అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంపత్ కుమార్,బొజ్జ రాజగోపాల్ శర్మ,భరత్‌శర్మ, నారాయణ ,ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, తాడూరి బలరాం శర్మ,పాలెపు చంద్రమౌళి శర్మ,అలవాల కృష్ణ,ద్యావళ్ళ సాయిశర్మ,అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రము శ్రీ యోగ, ఉగ్ర నృసింహస్వామి వార్ల ఊరేగింపు సేవ “శేషవాహనంపై గ్రామములోని పురవీధులలో తిరిగి దేవాలయమనకు తెచ్చారు.రాత్రి అమ్మవారికి షోడషోపచార పూజతో మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ గావించారు.

**నవదుర్గ సన్నిధిలో ప్రత్యేక పూజలు**



నూతన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో గత 12 సంవత్సరాలుగా నవదుర్గ సేవా సమితి ధర్మపురి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థమై నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని శ్రీ చంద్ర ఘంటా దుర్గా అలంకరణ రూపంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చతుష్షష్టి పూజ, మంత్రపుష్పం,మంగళ నీరాజనం విశేష పూజలను వేద పండితులు కాసర్ల వంశీ,నారంభట్ల ప్రశాంత్ కశోజ్జల బాలకృష్ణ.నర్మదేశ్వర మందిరంలో, పాలె పు చంద్రమౌళి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువుకట్ట వద్ద నూతన ప్రతిష్టిత అమ్మవారుకు మహా శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో జన్మించి వంశీకృష్ణ , మధు నటరాజ్, పెండ్యాల రాజేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శివపార్వతుల కల్యాణం

**-వేదమంత్రాలు మధ్య కొనసాగిన కళ్యాణ ఘట్టం**
**-దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి.ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ యువసేన ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్చకులు పాలిక మణిదీపకాచార్య, మంత్రరాజు జానకిరామకృష్ణాచార్యులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. పూజా



కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణ ఘట్టాన్ని సంప్రదాయబద్ధంగా జరిపించారు. శివపార్వతుల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శివపార్వతుల కల్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ ప్రజలు అమ్మవారి ఆశీస్సులు, శివపార్వతుల అనుగ్రహం అందరికీ కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం తో అమ్మవారి దీక్ష భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను కలిసిన బీజేపీ లేబర్ సెల్ నాయకులు



**జగిత్యాల,అక్టోబర్ 13 :** జగిత్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సురేందర్ ను భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా, పట్టణ లేబర్ సెల్ (కార్మిక విభాగం) ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు.నాయకులు అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ కట్టా విజయ్ కుమార్, జిల్లా కో-కన్వీనర్ బండారి ప్రభాకర్, జగిత్యాల మండల రైతు కార్మిక సెల్ కన్వీనర్ బండారి గంగారెడ్డి, జాబితాపూర్ గ్రామ కన్వీనర్ గంగాధర్, సంజీవ్, సీనియర్ అసిస్టెంట్ రేఖా మేడం తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల పెద్ద పోచమ్మ ఆలయ రహదారిని పునరుద్ధరించాలి

**-ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్‌కు గ్రామస్థులు,రైతుల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ముత్యాల పెద్ద పోచమ్మ ఆలయ ప్రాంతానికి వెళ్లే రహదారిని పునరుద్ధరించాలని కోరుతూ గ్రామ ప్రజలు, రైతులు మంగళవారం తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద చెరువు కట్ట కింద గతంలో సుమారు రెండు గొలుసుల వెడల్పుతో రహదారి ఉండేదని,ప్రస్తుతం ఆ రహదారి అక్రమనకు గురికావటం తో ట్రాక్టర్ సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని, గతంలో ఈ రహదారి పైన ట్రాక్టర్ల సైతం బోర్ల పడ్డాయని పేర్కొన్నారు. దీంతో రైతులు తమ వ్యవసాయ పనుల కోసం వెళ్లేందుకు, పంటలను తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని,గతంలో ఉన్న రహదారిని పరిశీలించి, పూర్వపు మార్గాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూంకు అజర్ ఘన సన్మానం

**-పార్టీలకు అతీతంగా చిన్ననాటి స్నేహానికి గౌరవం**

**చురకలు ప్రతినిధి**



**కోరుట్ల,అక్టోబర్ 13 :** కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ ఖయ్యూంను తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు అజర్ మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అబ్దుల్ ఖయ్యూంకు పూలమాల వేసి,స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించారు. రాజకీయ పార్టీలు వేరైనా చిన్ననాటి స్నేహానికి ప్రాధాన్యతనిస్తూ అజర్ అభినందనలు తెలిపారు.పార్టీలకు అతీతంగా స్నేహబంధాన్ని చాటిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**-గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
**-డయల్ 112 కాల్స్‌పై తక్షణమే స్పందించాలి**
**-ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 13 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా మంగళవారం రోజున ముస్తాబద్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు.ఈసందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతగా మెలగాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని,విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థపై అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,డయల్ 112 కు కాల్ రాగానే పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు , ఎస్.ఐ జ్యోతి , సిబ్బంది ఉన్నారు.



## శ్రీ కోటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణం

# ఆగమశాస్త్ర ప్రకారం జరగాలి

**-సిద్దులు నిర్మించిన మహిమాన్విత ఆలయం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరితీరాన సిద్దులకాలం లోనిర్మించిన మహిమాన్విత శ్రీకోటేశ్వరస్వామి ఆలయాన్ని రాబోయేగోదావరిపుష్కరాల్లో భాగంగా పాత ఆలయాన్ని తొలగించి ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతనం గా పునః నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే, అత్యంతపురాతన ఈ శైవక్షేత్ర పునఃనిర్మాణం ఆగమ వాస్తు శాస్త్ర ప్రకారం ఎలాంటిలోపాలు లేకుండా చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.పూర్వపు ఈ ఆలయం పూర్తిగారాతికట్టడంతో శాస్త్ర ప్రకారం సిద్దులు తమ మంత్రో పశక్తులతో నిర్మించబడిభక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతుంది. ప్రస్తుతం పునఃనిర్మించే గర్భగుడి ఆగమ వాస్తుశాస్త్ర ప్రకారం స్టీల్, ఇనుము ఉపయోగించ కుండా కృష్ణ శిలలతోనే నిర్మించాలని శాతవాహన కాలానంతరం కాలగర్భం లో కలిసిన శాతవాహన సామ్రాజ్య ఈశాన్య కోటబురుజుపై ఈ ఆలయాన్ని నిర్మించిన సిద్దులు గర్భగుడిలో కోటి ఇసుకరేణువులతో సైకతలింగాన్ని మంత్రోపశక్తులతో స్థాపించడంతో పాటు వారి కార్యసిద్ధికి గుర్తుగా ఆలయ దక్షణ బాగాన సిద్దేశ్వరస్వామి లింగాన్ని స్థాపించినట్లు ప్రసిద్ధి.ముందుగా గర్భగుడిలో కాశీ లింగాన్ని స్థాపించాలన్న శంకల్పంతో మునులు కాశీకి వెళ్లి లింగం తేవాలని ఆంజనేయుడిని ఆజ్ఞపించగా ఆయన కాశీ లింగం తెచ్చే సమయానికి ముహూర్థం దాటుతున్న సమయంలో సైకత లింగాన్ని స్థాపించినట్లు, కొంత ఆలస్యంగా వచ్చిన ఆంజనేయుడు కోపోద్రేకుడై తాను తెచ్చిన కాశీ లింగాన్ని ఆలయ ప్రాంగాణంలో పడేసి వెళుతుంటే సిద్దులు ఆయన ను శాంతింపజేసి తాను తెచ్చిన కాశీ లింగాన్ని ముందు దర్శించుకున్నాకే గర్భగుడిలోని కోటేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుంటారని తెలిపారు. ఇప్పటికి భక్తులు అలాగే దర్శనం చేసుకోవడం అనవాయితీ గా ఉంది.ఈ ఆలయాన్ని సిద్దులే నిర్మించారని చెప్పడానికి ఈ ప్రాంతానికి సమీపంలో నున్న మునుల గుట్టనే సాక్షంగా నిలిచింది.క్రీశ 8వ శతాబ్దం అనంతరం మునులు (సిద్దులు) ఈ గుట్ట పైభాగంలో నివాసముంటూ తపస్సు చేసిన ఆనవాళ్లు నేటికీ చెక్కుచెదర కుండా ఉండడం విశేషం. ఇప్పటికి ఈ మునేశ్వర్ల గుట్టపై వారు తపస్సు చేస్తూ నివాసమున్న ప్రాంతంలో ప్రజలు పూజలు చేయడం జరుగుతుంది. ప్రస్థినిత్యం పవిత్ర గోదావరి తీరానికి వచ్చి వెళ్లే మునులు శివారాధన కోసం ఈ ఆలయం నిర్మించినట్లు ప్రసిద్ధి. సిద్దులు నిర్మించిన ఆలయం కోటబురుజుపై ఉండడంతో కోట లింగంగా,కోటి ఇసుక రేణువులతో స్థాపించిన సైకత లింగం కావడంతో కోటేశ్వరస్వామిగా శివుడిని భక్తులు ఆరాదిస్తారు. ఆతర్వాత ఇక్కడ ఏర్పడిన గ్రామం పేరు కోటిలింగాల గా ప్రసిద్ధి చెందింది.ఉత్తర దిశలో గోదావరి, తూర్పుదిశలోమునిఏరు గా పిలువబడే పెద్ద వాగు కలిసే సంఘమ పవిత్ర ప్రదేశంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇంతటి పవిత్ర ప్రదేశం మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేదనడంలో సందేహంలేదు. ఇలాంటి మహిమాన్విత చరిత్ర కలిగిన సిద్దులు నిర్మించిన కోటేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణం ఆగమ, వాస్తు శాస్త్ర సాంప్రదాయ పద్ధతుల్లో జరగాలని,భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా శాస్త్రియంగా ఆలయ పునః నిర్మాణం జరగాలన్నది భక్తుల ఆకాంక్ష.ల



## సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయ శిక్షణ తరగతులు



**-విద్యార్థుల ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ముఖ్య వక్త సంఘనపట్ల దివాకర్**

**జగిత్యాల,అక్టోబర్ 13 :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని ముఖ్య వక్త దివాకర్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం “విద్యార్థుల ప్రగతి -ఉపాధ్యాయుల పాత్ర” అనే అంశంపై ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని గ్యాన్ -ది స్కూల్ ఆఫ్ కాంప్రహెన్సివ్ లెర్నింగ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన దివాకర్ ఉపాధ్యాయులకు పలు అంశాలపై మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. చదువ లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి అభ్యసన సామర్థ్యాన్ని నిరంతరం అంచనా వేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా ముఖ్యమని, వారితో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాలవైపు నడిపించాలని పేర్కొన్నారు. సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణ అందిస్తే పేద విద్యార్థులు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచేలా పాఠశాలలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం లో జ్యోతి హై స్కూల్ అండ్ ఐఐటీ అకాడమీ,మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సూర్య గ్లోబల్ స్కూల్,రవీంద్ర ప్లే స్కూల్,గ్యాన్-ది స్కూల్ ఆఫ్ కాంప్రహెన్సివ్ లెర్నింగ్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, రజిత రావు,జె.హరిచరణ్ రావు, మౌనిక రావు,సుమన్ రావు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన పోలీసులకు ప్రశంసా పత్రాలు




**చురకలు విలేఖరి,కరీంనగర్ రూరల్, అక్టోబర్, 13 :** విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన కరీంనగర్ రూరల్ పోలీసులకు ప్రశంసా పత్రాలు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నిన్న నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ఆలం గుర్తించి అభినందించారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎ. లక్ష్మారెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు రవి, అంజయ్య, సాగర్, మహిళా కానిస్టేబుల్ కీర్తన తమ విధి నిర్వహణలో కనబరిచిన పనితీరును పరిగణనలోకి తీసుకొని, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాల్లో పోలీసు సిబ్బంది చూపే నిబద్ధతను గుర్తించి ప్రోత్సహించడంలో భాగంగా ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.